PRGI No: TGBIL/25/A0946

విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 91 శుక్రవారం, అక్టోబర్ 30 2026 , పేజీలు - 4 వెల : 5 రూ/-

తెలంగాణ అభివృద్ధికి

కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది

- తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఢిల్లీలో జరిగిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సులో పాల్గొన్నారు.
- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది
- ఆర్ఆర్ఆర్ తెలంగాణ గేమ్ ఛేంజర్

హైదరాబాద్ :కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాల దిశగానే తెలంగాణ సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని కేంద్రం నిర్దేశించుకుందని, 30 ట్రిలియన్ డాలర్లలో 10 శాతాన్ని తెలంగాణ కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఢిల్లీలో తాజ్ ప్యాలెస్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై పెట్టుబడిదారులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రెండు కొత్త విమానాశ్రయాలను కేంద్రం మంజూరు చేసిందని వివరించారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.దేశంలో, హైదరాబాద్‌లో ఏరోస్పేస్ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బీజం వేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టారని పునరుద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పీవీ తెలంగాణ వ్యక్తి కావటం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఆర్ఆర్ఆర్ నిర్మిస్తామని కేంద్రం ఇప్పటికే హామీ ఇచ్చిందని, అది హైదరాబాద్‌కు మరో గేమ్ ఛేంజర్? అవుతుందన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి

ప్రత్యేక కార్యాచరణ

హైదరాబాద్, అక్టోబరు 29 : ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై (గురువారం) రాష్ట్ర సచివాలయంలో భట్టి విక్రమార్క ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కీలక అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కులం, మతం, డబ్బుతో దేశాన్ని

విభజించాలని చూస్తున్నారు

ఢిల్లీ: కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలీసుల లాఠీలకు

భయపడొద్దు

■ నవంబర్1న ర్యాలీకి తరలిరండి: ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు

ఢిల్లీ: నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో ఢిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు.

బ్యాలెట్ ద్వారా బీజేపీకి

బుల్లెట్ దింపాం

హైదరాబాద్ :"ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

నేను అప్పుడు అలా

మాట్లాడాల్సింది కాదు

- కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన

హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు.

102 ఉద్యోగాలకు టీజీపీఎస్సీ నుంచి

కొత్త నోటిఫికేషన్

హైదరాబాద్:తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 30 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయో పరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది.

పబ్లిక్ గొంతు నొక్కడం ఏ రకమైన

పబ్లిక్ హియరింగ్ అవుతుంది

హైదరాబాద్:తెల్లారి లేస్తే రాజ్యాంగాన్ని పట్టుకొని పోజులు కొట్టే రాహుల్ గాంధీ మీకాంగ్రెస్ పాలితరాష్ట్రంలోఏంజరుగుతుందో మీకు సోయి లేదా.. పబ్లిక్ హియరింగ్ అని చెప్పి.. పబ్లిక్ గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్ అవుతుందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కరువులో రాష్ట్రం ఉంటే సుందరీకరణ పేరుతో డ్రామాలు మీరే చెప్తున్నారు.. కరువు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఊళ్లల్లో నాటకాలు వేయాలంట.. జానపదాలు పాడాలంట.. పద్యాలు పాడాలట.. డ్రామాలు చేయాలట. ఇక్కడ మాత్రం మూసీలో లక్షన్నర కోట్ల లూటీకి ముఖ్యమంత్రి తెరలేపారని అన్నారు.ఆయనకు రియల్ ఎస్టేట్ తప్ప ఏం తెలియదని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు.. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని అంటరు.. అని అంటరని కేటీఆర్ గుర్తు చేశారు. అధికారుల నుంచి మాకు అందుతున్న సమాచారం

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు

ఏరియల్ వ్యూ

అమరావతి, అక్టోబరు 29 : ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (గురువారం) ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాల్లోని పంటలను పరిశీలిస్తున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అమరావతి నుంచి కాట్రేనికోన మండలం చెయ్యేరుకు చేరుకున్నారు.మార్గం మధ్యలో ఏరియల్ వ్యూ ద్వారా ఆర్నబ్ తుఫాన్ వల్ల నష్టపోయిన వరిచేలు, అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను ముఖ్యమంత్రి పరిశీలించి, రైతులకు భరోసా కల్పించారు. ఏరియల్ వ్యూ ద్వారా కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. నిమ్మకూరు, పామర్రు, బంటుమిల్లి, నరసాపురం, పాలకొల్లు, అమలాపురం, కాట్రేనికోన ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలను, కూలిన కొబ్బరి చెట్లను పరిశీలించి అన్నదాతలతో మాట్లాడారు

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే

కఠిన చర్యలు

ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నా మని తెలిపారు.ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

మల్లన్నసాగర్‌కు అతీ సమీపంలో బ్లాస్టింగ్‌లు

సిద్దిపేట : హైదరాబాద్ మూసీ నది సుందరీకరణకు నీటి తరలింపు కోసం

చేపడుతున్న నిర్మాణ పనుల వద్ద బండరాళ్ల బ్లాస్టింగ్ ల వల్ల మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రమాదంలో పడుతుందని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మల్లన్నసాగర్‌ను బీఆర్ఎస్ నాయకుల తో కలిసి పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గత రెండు నెలలుగా మల్లన్న సాగర్ రెండు వందల మీటర్ల దూరంలో బ్లాస్టింగ్‌కు సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆరోపించారు.

శుక్రవారం,
అక్టోబర్ 30, 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోవద్దు

- న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం
- నిందితులు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- అనంతుల లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాష్ట్ర సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): దివంగత అనంతుల లక్ష్మీనారాయణ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం పాల్వంచలోని లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి సమస్యలు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోవద్దని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులు ఎవరైనా సరే చట్టం నుంచి తప్పించుకోలేరని వారిని తప్పకుండా అరెస్టు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు చట్టపరిధిలో విధులు నిర్వర్తిస్తున్నారని కేసు దర్యాప్తు విషయంలో చట్టప్రకారం ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతోపాటు కుటుంబ సభ్యుల అవసరాలను గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధి కారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారు మనోధైర్యంతో ఉండాలని మంత్రి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, పట్టణ డీఎస్పీ సతీష్, డీసీసీ అధ్యక్షు రాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఊకంటి గోపాలరావు, తహసీ ల్దార్ దారా ప్రసాద్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగా రావు, మండల అధ్యక్షుడు భువనసుందర్ రెడ్డి, పెద్దమ్మతల్లి ఆలయ మాజీ అధ్యక్షుడు మహిపతి రామలింగం, కార్పొరేటర్ బాలు నాయక్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు గుండు రవికుమార్, పద్మశాలి సంఘం కార్యదర్శి దోమల కిషోర్, పిండిపూలు కన్నయ్య, ప్రభాకర్, దానం నర సింహారావు, బొమ్మ రామకిషోర్, రామ్మూర్తి, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజేస్తూ 70 ఎమ్ ఎమ్ యూట్యూబ్ ఛానల్ లో వస్తున్న సందేశాత్మకంగా నిర్లక్ష్యం షార్ట్ ఫిలింని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా యూట్యూబ్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ షార్ట్ ఫిలిం బాగుందని సన్నివేశాలన్నీ సహజసిద్ధంగా ఉన్నాయని అన్నారు. నటీనటులంతా చక్కగా నటించారని ప్రశంసించారు. టీం సభ్యులంతా ఇతర పనులు ఏం చేస్తున్నారు వారి వివరాలన్నీ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందరూ స్వీట్ అండ్ షాట్ వీడియోస్ చూస్తున్నారని తక్కువ సందేశం ఇచ్చేలా భవిష్యత్తులో షార్ట్ ఫిలింలో రూపకల్పన చేయాలని సమాజాన్ని చైతన్యపరిచే మేలుకొల్పే షార్ట్ ఫిలింలను తీయాలని తెలిపారు. పది నిమిషాల నివిడి గల షార్ట్ ఫిలిం మొత్తము చూసి ప్రతి సన్నివేశాన్ని ప్రతి ఆర్టిస్టుని అబ్జర్వ్ చేసి నటీనటులను ప్రశంసించారు. దర్శకుడు శ్రీనివాస్ దొడ్డ పనితీరు బాగుందని అన్నారు. లోటుపాట్లను సైతం తెలియజేసారు. అనంతరం టీం సభ్యులు ఎస్పీ రోహిత్ రాజును శాలువాతో సన్మానించారు. అనంతరం టీం సభ్యులు మాట్లాడుతూ షార్ట్ ఫిలిం మొత్తం చూస్తూ టీం సభ్యులను ప్రశంసించడం ఆనందకరమని ఎస్పీ రోహిత్ రాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాస్ దొడ్డ, నటీనటులు జలాల్, ఆవుదుర్తి సతీష్, ప్రేమ్ సాగర్ బాబు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): భారత ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాల పోస్టర్ ను గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశం యువతలో ప్రజాస్వామ్య విలువలు నాయకత్వ లక్షణాలు సామాజిక బాధ్యత దేశాభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లాస్థాయి విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. భారత దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యువత తమ ఆలోచనలు అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలుస్తుంది. యువతలో పార్లమెంటరీ వ్యవస్థ రాజ్యాంగ విలువలు పౌర బాధ్యతలు దేశ నిర్మాణంలో యువత పాత్రపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఈనెల 31వ తేదీన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నందు "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అనే అంశంపై 3 నిమిషాలు మాట్లాడే సమయం ఉంటుంది. 18 నుండి 25 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొనే అవకాశం కలదు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలో పాత మిత్రుల ఖుషి ఖుషి

- మంత్రి పొంగులేటికి మధురానుభూతి మూడు దశాబ్దాల తర్వాత ఆత్మీయ భేటీ
- కళాశాల నాటి స్నేహితులతో ఆనందంగా ముచ్చటించిన మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): కాలం మారినా.. బాధ్యతలు పెరిగినా.. పదవుల్లో ఉన్నత స్థాయికి చేరినా.. కళాశాల నాటి స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదు. దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత మిత్రులు ఆత్మీయ పలకరింపులు, మధుర జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన కళాశాల నాటి స్నేహితులతో కలుసుకున్న సందర్భం గురువారం కొత్తగూడెంలో ఆసక్తికరంగా నిలిచింది. కొత్తగూడెం పట్టణ పరిధిలోని బూడిదగడ్డ ప్రాంతానికి చెందిన న్యాయవాది, తన మిత్రుడు జంగాల పద్మనాభరావు కుమార్తె వివాహం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ వేడుకకు మంత్రి పొంగులేటి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే.. ఈ వివాహ వేడుక ఆయనకు మరో మధురానుభూతిని మిగిల్చింది. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు సీఆర్ రెడ్డి లా కళాశాలలో తనతో కలిసి న్యాయవిద్య అభ్యసించిన మిత్రులు పదిమందికిపైగా అదే వేడుకకు హాజరయ్యారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వెంకట్ గుప్తా, రవీందర్‌రెడ్డి, కరుణాకర్, రాజారెడ్డి, సునీల్, గోపాలకృష్ణ, సంజీవరావు తదితర మిత్రులతో మంత్రి ఆత్మీయంగా గడిపారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కొద్దిసేపు కూర్చొని కళాశాల రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి అనుభవాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకోవడంతో అక్కడ సందడి నెలకొంది. సంతోషం వ్యక్తం చేసిన మిత్రులుతమతో కలిసి చదువుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మంత్రిగా ఎదగడం ఆనందంగా ఉందని మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

అప్పట్లో ఆయన తమతో కలిసి కొంతకాలం న్యాయవిద్య అభ్యసిం చారని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత కొన్ని శుభకార్యాల్లో కొందరం కలుసుకున్నప్పటికీ ఇలా మిత్రులంతా ఒకచోట చేరడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.

ఏళ్లు గడిచినా స్నేహంలోని ఆత్మీయత ఏమాత్రం తగ్గలేదని ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది.

మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): కొత్తగూడెం పట్టణంలో గురువారం జరిగిన ఓ వివాహ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడంతో పాటుగా విద్యానగర్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంప్ ఆఫీస్ కి వచ్చి పార్టీ శ్రేణులు తోపాటు కార్యకర్తలను కలుసుకొని వివిధ ప్రజా సమస్యలను తెలుసుకొని వారితో పాటే ఉన్న వివిధ శాఖల అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బిలేటెడ్ బర్త్ డే శుభాకాంక్షలను నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతోపాటు కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణతో పాటు పలువురు సిఐలు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు తెలపడంతో పాటుగా శాలువలతో సత్కరించి పూల మొక్కలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల పట్టణ నాయకులు కార్పొరేటర్లు సర్పంచులు అనుబంధ సం ఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మద్దెల సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి

- శివ కుమార్ ను పరామర్శించిన మాల మహానాడు ప్రధాన నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ బంజారాహిల్స్ లోని టి ఎక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆయనను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మరిపల్లి శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ జి.రమేష్ తదితరులుపరామర్శించి ఆరోగ్యపరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. మద్దెల శివకుమార్ త్వరగా కోలుకొని ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ కార్యాలయం కోసం స్థల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తీ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అతి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గోపాలరావు, ఆళ్ల మురళి, పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ముందుకు

- ఓటుతో అభివృద్ధి
- మాజీ కౌన్సిలర్ బండారి

భద్రాద్రి కొత్తగూడెం (విశాల జ్యోతి): కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర ఆదేశాల మేరకు గురువారం 56 డివిజన్లో ఎమ్మెల్సీ ఓట్లు ఆన్లైన్లో నమోదు ప్రక్రియను మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో కొనసాగింది. పట్టబద్రుల ఓటర్ నమోదు చేసుకోవడం మన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునే ముఖ్యమైన అడుగని బండారి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి ఓటు భావితరాల భవిష్యత్తుకు మీ భాగస్వామ్యం అని పేర్కొన్నారు.

డిమాండ్ల వ్యక్తీకరణ కోసం ఉద్యమాలు

- గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణపై గీతంలో ఆతిథ్య ఉపన్యాసం

పటాన్చెరు అక్టోబర్ 29,(విశాలజ్యోతి), భారతదేశం, దక్షిణాఫ్రికాలోని గృహ కార్మికుల ఉద్యమాలు కుల వ్యతిరేక, స్త్రీవాద, నల్లజాతి చైతన్య ప్రసంగాల ద్వారా చట్టపరమైన, సామాజిక గుర్తింపు కోసం తమ డిమాండ్లను వ్యక్తీకరిస్తున్నాయని టఫ్ట్స్ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ విజిటింగ్ ఫెలో డాక్టర్ సోనాల్ శర్మ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఆసియా అధ్యయన కేంద్రం యొక్క పట్టణీకరణ, లింగం, శ్రమ క్లస్టర్ ఆధ్వర్యంలో గురువారం 'ఇళ్ల నుంచి వీధుల వరకు: భారతదేశం, దక్షిణాఫ్రికాలో గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణ' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోనాల్ శర్మ మాట్లాడుతూ, తన విస్తృత క్షేత్ర పరిశోధన ఆధారంగా శ్రమ, వర్గం, కులం, జాతి, లింగం మధ్య పరస్పర సంబంధాలను వివరి ంచారు. ఈ అంశాలు హక్కులు, గుర్తింపు కోసం గృహ కార్మికుల పోరాటాలను ఎలా ప్రభావితం చేస్తాయో ప్రస్తావించారు. అలాగే గౌరవం, న్యాయం, సామాజిక భద్రత కోసం వారి డిమాండ్లను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం, కార్మిక సంఘాలు, ఎన్జీవోల పాత్రను విశ్లేషించారు.

ఈ కార్యక్రమాన్ని ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ దేబా ద్రితా చక్రవర్తి, మీడియా స్టడీస్-విజువల్ కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుసాన్ కోషి సమన్వయం చేశారు.

రత్న కుమార్ కి పలువురు పరామర్శ

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): సిపిఐ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు కరిష రత్నకుమారిని గురువారం ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య నాయకురాళ్ళు కలిసి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకురాలు మాట్లాడుతూ కరిష రత్నకుమారి త్వరగా కోలుకొని మరల మా అందరి మధ్యలో తిరగాలని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ధైర్యం చెప్పారు. రెండు మోకాళ్ళ ఆపరేషన్ ను ధైర్యంగా చేయించుకుని సక్సెస్ అయి తిరిగి వచ్చి నందుకు సంతోషిస్తూ రత్నకుమారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మామిడాల ధనలక్ష్మి, నార్ల లక్ష్మి, మేదిని లక్ష్మి, షాహిన్, పైడిపల్లి లక్ష్మి, కైసర్, రమ మానస, సుజాత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి గణపతి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

- సంకష్టహర చతుర్దశి సందర్భంగా పోటెత్తిన భక్తులు

పటాన్ చెరు, అక్టోబర్ 29 (విశాలజ్యోతి), రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో సంకష్టహర చతుర్దశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పంచామృత అభిషేకం నిర్వహించగా, సింధూర వర్ణంలో సిద్ధి గణపతి భక్తులకు విశేష దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వ ర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులు

గడువు కంటే ముందే పూర్తి చేస్తాం

- నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులు ప్రారంభం
- గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం ఆలయం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతం చేసిందని అన్నారు. గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి ఆలయం చుట్టూ జరుగుతున్న పునరుద్ధరణ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్ అండ్ బి దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రధాన ఆలయాలను అనుసంధానిస్తూ ప్రత్యేక ఆలయ పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంతో పాటు మార్గంలోని ఇతర ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భద్రాచలం ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని ఇదే వేగంతో పనులు కొనసాగితే నిర్దేశిత గడువు కంటే సుమారు పది రోజుల ముందుగానే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని తెలిపారు. ఇప్పటికే కొన్ని స్లాబుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని రాతి కట్టడాలకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వెల్లడించారు. నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులను ప్రారంభించి వాటిని క్షేత్రస్థాయిలో ప్రతిష్ఠించే ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన కాంక్రీట్ పనులతో పాటు మాడవీధులకు సంబంధించిన పనులను కూడా సమాంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఆలయం ఒకవైపు నివాస ప్రాంతాలు మరోవైపు ఉండటంతో కొండపై రాతిని తొలగించే పనులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సి వస్తోందని మంత్రి వివరించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు 24 గంటల పాటు కష్టపడి పనిచేస్తూ ప్రాజెక్టు పురోగతికి కృషి చేస్తున్నారని అభినందించారు. గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు.
భద్రాచలం పట్టణంలో స్థానిక వర్షాల కారణంగా వరదనీరు నిలిచిపోకుండా సులభంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు ముఖ్యమంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని ఆ పనులను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భద్రాచలం ఆలయంతో పాటు పట్టణాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి శాఖ అధి. కారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సింధు ఆదర్శ్ రెడ్డి గారి చొరవతో

ఎల్.ఐ.జి. కాలనీప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

పటాన్చెరు అక్టోబర్ 29, (విశాలజ్యోతి), భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారి చొరవతో ఎల్.ఐ.జి. కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మహర్దశ పట్టింది. సేల్స్‌ఫోర్స్ కంపెనీ, నిర్మాణ్ సంస్థ సహకారంతో పాఠశాలను ఆధునీకరించారు. పాఠశాలలో ప్లంబింగ్, ఎలక్ట్రికల్ పనులు, పెయింటింగ్, లీకేజీల మరమ్మతులు, ఫ్లోరింగ్ పనులు చేపట్టడంతో పాటు పిల్లల కోసం ఆర్ట్ వర్క్, ఆట పరికరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను సింధు ఆదర్శ్ రెడ్డి గారు స్వయంగా పరిశీలించి, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన సేల్స్‌ఫోర్స్ ప్రతినిధి పాండురంగారావు గారికి, నిర్మాణ్ సంస్థ సభ్యులు నికీ, సౌమ్యలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు శౌర్య, రాజకుమారి, ఎల్.ఐ.జి. కాలనీ అధ్య క్షులు యాదగిరి రెడ్డి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

విల్సన్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ

నాగబాబు పుట్టినరోజు వేడుకలు

- అనాధలకు దుప్పట్లు భోజనాలు పంపిణీ
- మెగా బ్రదర్స్ సేవలు చిరస్మరణీయం

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): ప్రముఖ సినీ నిర్మాత ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్ బాబు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ సూపర్ బజార్ బస్టాండ్ సెంటర్ తదితర ఏరియాలో ఉన్న అనాధలకు దుప్పట్లు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విల్సన్ బాబు మాట్లాడుతూ మెగా బ్రదర్స్ సేవలను కొనియాడారు.
ప్రజాసేవకు అంకిత మైన నాగ బాబుని అభిమానులతో పాటుగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మెగా బ్రదర్స్ ప్రజా సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మెగా అభిమానులు మతిన్, దుర్గా రావు, సందీప్, అజయ్ కుమార్, గౌస్, పాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పొందుతున్న

క్యులినరీ మెడిసిన్.. అసలేమిటి.. ఏం చేస్తుంది

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడంతోపాటు దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి, నియంత్రించడానికి ఉపయోగపడే విధానంగా క్యులినరీ మెడిసిన్ ప్రాధాన్యం సంతరించుకుంటోంది. పోషకాహార శాస్త్రాన్ని వంట చేసే పద్ధతులతో అనుసంధానిస్తూ, రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన భోజనాన్ని ఎలా సిద్ధం చేసుకోవాలో ఇది నేర్పిస్తుంది. ఏ ఆహారం తీసుకోవాలనే విషయంపై అవగాహన ఉన్నప్పటికీ, దానిని పోషకాలు సమృద్ధిగా ఉండే భోజనంగా ఎలా తయారు చేసుకోవాలో చాలామందికి తెలియదు. వైద్య విద్యలో పోషకాహారంపై తగిన శిక్షణ లేకపోవడం వల్ల, కొందరు వైద్యులు కూడా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఆహార సూచనలు ఇవ్వడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, ఆహార లభ్యత సమస్యలు ఉన్నవారికి సాధారణంగా ఇచ్చే ఆహార సూచనలను పాటించడం మరింత కష్టమవుతుంది.

క్యులినరీ మెడిసిన్ అంటే..

క్యులినరీ మెడిసిన్ అనేది వైద్యం, పోషకాహార శాస్త్రం, వంటకళ, ప్రవర్తనా శాస్త్రం వంటి విభాగాలను కలిపే ఆధారపూర్వక విధానం. ఇందులో భాగంగా ఆరోగ్యానికి మేలు చేసే పదార్థాలను ఎంచుకోవడం, సమతుల్యమైన భోజనం తయారు చేయడం, వంటకాల్లో అవసరమైన మార్పులు చేసుకోవడం వంటి నైపుణ్యాలను నేర్పిస్తారు. ఆహారంలోని పోషకాలు శరీర జీవక్రియలు, వాపు ప్రక్రియలు, కణాల పనితీరుతో సంబంధం కలిగి ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎం.టీఓఆర్, ఏఎంపీకే, సిర్ట్యూయిన్స్ వంటి కణస్థాయి ప్రక్రియలపై పోషకాల ప్రభావాన్ని కూడా శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. అయితే, వీటికి సంబంధించిన కొన్ని పరిశోధనలు ప్రయోగశాలల్లోని కణాలు, జంతువులపై నిర్వహించినవే. అందువల్ల క్యులినరీ మెడిసిన్ ద్వారా మానవుల్లో ఈ ప్రక్రియల్లో నిర్దిష్ట మార్పులు వస్తాయని ఇప్పుడే నిర్ధారించలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఏమేం లాభాలు ఉంటాయి..

ఊబకాయం, టైప్-2 మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల నిర్వహణలో కూడా ఈ విధానాన్ని వైద్య చికిత్సకు అనుబంధంగా ఉపయోగించవచ్చు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, పోషక అవసరాలు, ఆహారపు అభిరుచులు, ఆర్థిక స్థితిని బట్టి భోజన ప్రణాళికలను రూపొందించడంలో ఇది సహాయపడుతుంది. పోషకాహార నిపుణులు వ్యక్తిగత అవసరాలను అంచనా వేసి తగిన సూచనలు అందిస్తారు. అలాగే ప్రాంతీయ ఆహారపు అలవాట్లు, సంస్కృతి, అందుబాటులో ఉన్న పదార్థాలకు అనుగుణంగా వంటకాలను మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల ఆరోగ్యకరమైన ఆహార నియమాలను రోజువారీ జీవితంలో పాటించడం సులభంఅవుతుంది. అయితే, ఈ విధానం ఒక్కటే వ్యాధుల నియంత్రణలో ఎంతవరకు ప్రభావం చూపుతుందో నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం.

నిపుణులు ఏం చెబుతున్నారు..

సామూహిక వైద్య సేవల్లోనూ క్యులినరీ మెడిసిన్‌ను భాగం చేయవచ్చు. ఒకే సమయంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు, ఆరోగ్యకరమైన వంటకాల తయారీపై ప్రత్యక్ష శిక్షణ అందించే కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఇలాంటి సమావేశాల్లో పాల్గొనేవారు వంట పద్ధతులు నేర్చుకోవడం, ఆహార నియమాలను పాటించడంలో ఎదురయ్యే సమస్యలను చర్చించడం, ఇతరుల అనుభవాల నుంచి తెలుసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించేందుకు ప్రోత్సాహం పొందవచ్చు. అయితే, ఈ కార్యక్రమాల నిర్వహణ ఖర్చులు, సిబ్బంది అవసరాలు, రోగుల హాజరు, నిధుల లభ్యత వంటి అంశాలు వాటి అమలుపై ప్రభావం చూపుతాయి.
పోషకాహారంపై ఇచ్చే సూచనలను ఆచరణలో పెట్టేందుకు అవసరమైన వంట నైపుణ్యాలను అందించడం ఈ విధానం ప్రధాన లక్ష్యం. సంప్రదాయ వైద్య సలహాలకు ఇది తోడ్పడగలిగినప్పటికీ, దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాలపై దీని స్వతంత్ర ప్రభావాన్ని నిర్ధారించేందుకు మరింత శాస్త్రీయ ఆధారాలు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

చిరుధాన్యాలతో చేసినంత మాత్రాన చిరుతిళ్లు

ఆరోగ్యకరమేనా నిపుణులు ఏమంటున్నారు.

పండుగల సమయంలో సంప్రదాయ వంటకాలతోపాటు చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, అవకాడోతో తయారుచేసిన ఆహార పదార్థాలు, కాల్చిన చిరుతిళ్లు, గాలి వేడితో వేయించే వంటకాలకు ఆదరణ పెరుగుతోంది. గుల్గులే, గుజియా, ఇంట్లో తయారుచేసే తీపి పదార్థాలు, నమక్‌పారే వంటి సంప్రదాయ వంటకాలు పండుగల ఆనందంతోపాటు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే అవగాహన పెరగడంతో, రుచిని తగ్గించకుండా తక్కువ నూనెతో, పోషకాలు ఎక్కువగా ఉండే పదార్థాలతో వంటకాలను రూపొందించేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు సాగే వేడుకల్లో కడుపు నిండుగా, భారంగా అనిపించకుండా ఉండే వంటకాలకు ప్రాధాన్యం పెరుగుతోందని ఆహార రంగ నిపుణులు చెబుతున్నారు. చిరుధాన్యాలతో చేసిన అల్పాహారాలు, కూరగాయలతో కూడిన వంటకాలు, ఉడికించిన లేదా కాల్చిన పదార్థాలు సంప్రదాయ రుచులను కొత్త పద్ధతుల్లో అందిస్తున్నాయి. అయితే వంటకం పేరులో ఆరోగ్యకరమైన పదార్థం ఉందని మాత్రమే దాన్ని పోషక విలువలున్న ఆహారంగా భావించకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

చిరుధాన్యాలు ఉంటే ఆరోగ్యకరమేనా..

చిరుధాన్యాల్లో పీచు పదార్థం, ఖనిజాలు వంటి పోషకాలు ఉంటాయి. శుద్ధి చేసిన ధాన్యాల స్థానంలో తృణధాన్యాలను ఎంచుకోవడం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. కానీ చిరుధాన్యాలతో తయారుచేసిన డిమ్‌సమ్ లేదా ఇతర అల్పాహారాలు అన్నీ తప్పనిసరిగా ఆరోగ్యకరమైనవని చెప్పలేం. వాటిలో ఉపయోగించే పదార్థాలు, లోపల పెట్టే కూరగాయలు లేదా ఇతర పదార్థాలు, సాస్‌లు, నూనె పరిమాణం, వడ్డించే మోతాదుపై పోషక విలువలు ఆధారపడి ఉంటాయి. అవకాడోలో అసంతృప్త కొవ్వులు, పీచు పదార్థం ఉంటాయి. అయితే చీజ్, క్రీమ్ సాస్‌లు, అధిక కేలరీల పదార్థాలు ఎక్కువగా కలిపిన అవకాడో టాకో ఆరోగ్యకరమైన ఎంపిక కాదు. అలాగే గాలి వేడితో వేయించడం లేదా కాల్చడం ద్వారా సాధారణంగా ఎక్కువ నూనెలో వేయించే విధానంతో పోలిస్తే నూనె వినియోగాన్ని తగ్గించవచ్చు. అయినప్పటికీ, అలా తయారుచేసిన వంటకంలో కేలరీలు, ఉప్పు, సంతృప్త కొవ్వులు తక్కువగా ఉంటాయని హామీ లేదు. చిరుధాన్యాలతో తయారైందని చెప్పే వంటకంలో ఇతర ధాన్యాలు, అదనపు చక్కెరలు, రుచిని పెంచే పదార్థాలు ఎంతవరకు ఉన్నాయో కూడా పరిశీలించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

ఆహారపు అలవాట్లు ముఖ్యం..

ఒక్క పండుగ భోజనం ఆధారంగా ఆరోగ్యాన్ని అంచనా వేయలేమని, దీర్ఘకాలంలో మనం అనుసరించే ఆహారపు అలవాట్లే కీలకమని నిపుణులు చెబుతున్నారు. తరచూ అధిక కేలరీలు, ఎక్కువగా శుద్ధి చిఆహారమని ప్రచారం చేసినంత మాత్రాన అది మెరుగైన పోషకాహారమని భావించకూడదు.

కాసిపేటను కరువు మండలంగా ప్రకటించకపోతే ఆందోళనలు : బీఆర్ఎస్

కాసిపేట : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్‌నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కాసిపేట మండలం ఏజెన్సీ ప్రాంత పరిధిలో ఉండటంతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్నారని, ఇలాంటి ప్రాంతాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం సరికాదని పేర్కొన్నారు. కరువు మండలాల ఎంపికకు ప్రభుత్వం అనుసరించిన ప్రమాణాలేమిటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 18 మండలాలు ఉండగా 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం లో నెన్నెల, వేమనపల్లి మండలాలను మాత్రమే ఎంపిక చేశారని, కాసిపేటతో పాటు మిగిలిన మండలాలను విస్మరించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.
ఈ విషయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే స్పందించి, మండలానికి జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పాలన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

చలికాలంలో వద్ధులకు చేయూత..

లక్ష్మీ గజేందర్ సేవాభావం! శివ గాయత్రి అనాథ వద్ధాశ్రమంలో వద్ధులకు స్వేటర్లు పంపిణీ..

జగిత్యాల, అక్టోబర్ 29: చలికాలంలో వద్ధులు చలిబారిన పడకుండా వారికి అండగా నిలవాలనే సేవాభావంతో గూడూరి లక్ష్మీ గజేందర్ ముందుకొచ్చారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆమె ప్రస్తుతం జగిత్యాల పట్టణంలోని గోవిందపల్లిలో ఉన్న బందావన్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. జగిత్యాల రాజేశుని గుట్టలోని శివ గాయత్రి అనాథ వద్ధాశ్రమంలో ముగ్గురు మహిళలు, ఐదుగురు పురుషులకు స్వేటర్లు అవసరమని తెలుసుకున్న లక్ష్మీ గజేందర్ గురువారం వాటిని తీసుకొచ్చి ఎనిమిది మంది వద్ధులకు అందజేశారు. అంతేకాకుండా ఆశ్రమంలోని వద్ధులకు భోజన సదుపాయం కూడా కల్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ అనాథలుగా ఉన్న వద్ధులకు తమ ఆశ్రమం ఆశ్రయం కల్పిస్తుందని తెలిపారు. ఆదరణకు నోచుకోని వద్ధులు ఎవరైనా ఉంటే ఆశ్రమంలో చేర్చుకుంటామని పేర్కొన్నారు. వేడుకలను వద్ధుల మధ్య జరుపుకోవాలిజన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు, పెద్దల జయంతి, వర్ధంతి వంటి ప్రత్యేక సందర్భాలను ఆశ్రమంలోని వద్ధుల మధ్య జరుపుకోవాలని శ్రీనివాస్ సూచించారు. ఇలాంటి సందర్భాల్లో వద్ధులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా మన పెద్దల సమక్షంలో వేడుకలు జరుపుకున్న అనుభూతి కలుగుతుందని అన్నారు. సమాజంలో సేవాభావం కలిగిన వారు ముందుకొచ్చి వద్ధులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలో శుభాకాంక్షలు..

బాధిత కుటుంబాలకు పరామర్శ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పర్యటన

జగిత్యాల, అక్టోబర్ 29: జగిత్యాల మండలంలోని వంజరుపల్లి గ్రామంలో పుల్ల మల్లయ్య కుమారుడి వివాహ వేడుకకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన మోతుకు దశరథం (తండ్రి మీనయ్య), మోతుకు రాజం మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన ఉంగరాల లక్ష్మరాజం తల్లి ఉంగరాల అమతమ్మ మతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సదాశివ రావు, సర్పంచులు గంగ మల్లయ్య, ప్రకాష్, ఉపసర్పంచులు శేఖర్, హరీష్, మాజీ ఎంపీటీసీలు కూడుకల లక్ష్మణ్, శంకర్, మాజీ సర్పంచులు నరేష్, మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీకాంత్, మహేష్ గౌడ్, వార్డు సభ్యులు, చేదల తిరుపతి, గంగాధర్, పడిగెల శ్రీనివాస్, లక్ష్మరాజం, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న కు లేఖ...

ఎమ్మెల్యే హామీపై మొర... నారాయణపూర్ ముంపు గ్రామ ప్రకటనపై గ్రామస్థుడి వేడుకోలు



జగిత్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి హుండీలో భక్తుడి కానుకల మధ్య ఓ లేఖ బయటపడటం ఆసక్తికరంగా మారింది. దేవుడికి మొక్కులు చెల్లించుకోవడమే కాదు.. ప్రజాప్రతినిధి ఇచ్చిన హామీ నెరవేరాలని స్వామివారినే వేడుకుంటూ రాసిన ఈ లేఖ ఇప్పుడు చర్చనీయాంశమైంది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని కోరుతూ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ లేఖ రాసినట్లు తెలుస్తోంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తమ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చేలా చూడాలని అందులో విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

ప్రజాప్రతినిధి హామీపై అంజన్నకే మొర!

తమ గ్రామంపై ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని, ఎమ్మెల్యే ఇచ్చిన మాట కార్యరూపం దాల్చాలని కోరుతూ లేఖను హుండీలో వేసినట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధుల హామీలు నెరవేరాలని భక్తుడు స్వామివారిని వేడుకోవడం పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా హుండీలో నగదు, బంగారం, వెండి కానుకలు కనిపిస్తుంటాయి. కానీ ప్రజా సమస్యకు పరిష్కారం కోరుతూ, ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ వచ్చిన ఈ లేఖ ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం పాదయాత్ర చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ని కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సొప్పరి క్రాంతి,గుత్తుల తరుణ్.

హైదరాబాద్, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తొలగించాలని మహాపాదయాత్ర నిర్వహిస్తున్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు పేదల పెన్నిధి ఈటల రాజేందర్ అన్నను మర్యాదపూర్వకంగా కలిసి జన సంకల్ప యాత్ర లో భాగంగా ఈ రోజున వారి పాదయాత్రలో మేము కూడా భాగసామ్యూలం అవడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు సోప్పరి క్రాంతి , గౌతమ్ పూర్ వార్డు మెంబర్ గుత్తుల తరుణ్, సాయి తేజ తదితరులు పాల్గొనడం జరిగింది.

గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగుతున్నారా.. !!

మారుతున్న కాలంలో ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పెరుగుతున్నాయి. గోరెవెచ్చని నిటిలో తేనె, నిమ్మరసం ఆరోగ్యపరమైన వినియోగం. ఇలా తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రతీ రోజు ఉదయం పరగడపున ఇలా తాగటం వలన మెటబాలిజం పెరిగి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. నిమ్మరసంలో ఎన్నో పోషకాలు ఉంటాయి. అందుకే చాలా మంది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తాగడానికి ఇష్టపడతారు. దీని ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాగా.. ఇలా తీసుకోవటం పైన నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది పరగడపున ఇలా తేనె, నిమ్మరసం కలిపిన నీరు తీసుకోవటం అలవాటుగా మార్చుకున్నారు. దీని వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. బరువును తగ్గించడం కోసం ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. అయితే కొందరు ఈ నీటిలో తేనెకు బదులుగా చక్కెర కలిపి తాగుతుంటారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు ఎట్టి పరిస్థితిలోనూ నిమ్మకాయ నీళ్లలో చక్కెర కలపకూడదు. ఉప్పును కూడా కలపకూడదు. ఎండవల్ల మీ శరీరం డీహైడ్రేషన్ బారిన పడితేనే అలాంటి సందర్భంలోనే నిమ్మకాయ నీళ్లలో ఉప్పు, చక్కెర కలిపి తాగాలి. రోజుకు 1 లేదా 2 సార్లు తాగాలని మాత్రమే నియమం పెట్టుకోవాలి. అన్నే సార్లు తాగాలి. లేదంటే శరీరంపై నెగెటివ్ ప్రభావం పడుతుంది. నిమ్మకాయ నీళ్లను తయారు చేసేందుకు ఉపయోగించే నీళ్లు చాలా శుభ్రంగా ఉండాలి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మకాయ నీరు తాగడం ద్వారా శరీర హైడ్రేషన్ బాగా ఉంటుంది. కాగా, ఈ జ్యూస్ ను పరగడుపున తాగడం వల్ల కడుపులో యాసిడ్ ఉత్పత్తి ప్రేరేపించబడటంతో రోజంతా తీసుకునే ఆహారాన్ని జీర్ణ చేయడంలో సహాయపడుతుంది. ఇలా రోజు ఈ జ్యూస్ తీసుకోవటం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిమ్మకాయ ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని చెప్పి కొందరు నేరుగా నిమ్మరసాన్ని సేవిస్తర్తీ ఉంటారు. ఇలా చేయటం సరైన విధానం కాదు. నిమ్మకాయ రసంలో ఆమ్ల గుణాలు ఉంటాయి. ఇవి దంతాలకు నేరుగా తాకితే దంతాలపై ఉండే ఎనామిల్ పొర కరిగిపోతుంది. దీంతో దంతాలు బలహీనంగా మారుతాయి. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు ఈ నీళ్లను ఎట్టి పరిస్థితిలోనూ పరగడుపున సేవించకూడదు. ఈ నీళ్లను తాగాలని భావిస్తే ఉదయం అల్పాహారం చేసిన తరువాత 40 నిమిషాలు ఆగి ఆ తరువాత తాగవచ్చు. ప్రతీ రోజు నిర్దేశించిన సమయంలో పరమితి మేరకు ఈ నీరు తాగటం ద్వారా ఆరోగ్య పరంగా ప్రయోజనాలు పొందే అవకాశం

భార్య నౌకరి.. భర్త పెత్తనం..!

పంచాయతీ నుంచి స్కూళ్లకు సోకిన రోగం కల్లెడ సర్కార్ బడిలో నిర్వాకం ఇబ్బందుల్లో టీచర్లు

జగిత్యాల, అక్టోబర్ 29: ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో కుటింబికుల జోక్యాన్ని నివారిస్తూ ప్రభుత్వ నిబంధనలున్నా కల్లెడ ప్రభుత్వ పాఠశాలలో భేఖాతారవుతున్న సంఘటన ఇది. జగిత్యాల జిల్లాలోని కల్లెడ గ్రామములోని ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా లో మహిళ పని చేస్తోంది. ప్రతి రోజు కరీంనగర్ నుంచి పాఠశాలకు వచ్చే సదరు ప్రధానోపాధ్యాయురాలితోపాటు ఆమె భర్త కూడా కారులో బడికి ప్రతి రోజు వస్తాడని తెలిసింది. డ్రైవర్ గా వస్తున్న హెచ్. ఎం. భర్త అక్కడికే పరిమితం కాకుండా టీచర్ల విధుల్లో జోక్యం చేసుకొంటున్నట్లు తెలిసింది. ఇక్కడితో ఆగకుండా టీచర్ల భోధనాతీరును ప్రశ్నిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికితోడు వివిధ స్కూల్ పనుల్లో టీచర్లను ప్రశ్నించాల్సిన ప్రధానోపాధ్యాయురాలి స్థానంలో ఆమె భర్త టీచర్లను నిలదిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్. ఎం. ఆఫీసులో ఎప్పుడు ఉంటుండడముతో మహిళా టీచర్లు ఆఫీస్ రూమ్ లోకి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది. తన విధుల్లో భర్త జోక్యాన్ని నివారించాల్సిన ఆ ప్రధానోపాధ్యాయురాలు తన భర్త కు పరోక్ష మద్దతూ ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు అ స్కూల్లోనే హెచ్ ఎం భర్త స్కూల్ కాంపౌండ్లోనే ఉంటుండడంతో అక్కడి మహిళా ఉపాధ్యాయినిలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసింది. ఇక్కడి బడిలో విధుల్లో చేరిన నాటి నుంచి సదరు ప్రధానోపాధ్యాయురాలి మూలంగా టీచర్లు, పేరెంట్స్ నేటి వరకు ఇబ్బందులను ఎదుర్కొంటూనే తమ విధులను పూర్తి చేస్తున్నట్లు తెలిసింది. ఎవరికైనా హెచ్. ఎం. భర్త పెత్తనం పై ఫిర్యాదు చేస్తే ఎక్కడ మరిన్ని వేధింపులుంటాయానే ఆవేదనలో అక్కడి టీచర్లు చేరుకొన్నట్లు తెలిసింది. గత ఎస్సీస్సి పరీక్షల సమయంలోను రాయికల్ పరీక్షా కేంద్రంలో పర్యవేక్షణ అధికారిగా విధులు నిర్వహించిన సమయంలోనూ పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాలను తీసుకెళ్లే విధుల్లోను సదరు హెచ్. ఎం భర్త పూర్తి స్థాయిలో విధులు నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ఇదే పాఠ శాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్ పంపిస్తే సాధారణంగా మరో ఇద్దరు ఈ పాఠశాలలో విధుల్లో చేరితేనే ఇక్కడి ఇద్దరినీ రిలీవ్ చేస్తారన్నట్లు సమాచారం. కానీ ఇక్కడికి ఇద్దరు రాకుండానే ఉన్నోళ్లను రిలీవ్ చేయడంపై స్థానికంగా విమర్శలు పెరిగాయి. ఏది ఏమైనా సదరు ప్రధానోపాధ్యాయురాలి వ్యవహార తీరుపై స్థానికంగా వ్యతిరేకత పెరుగుతుండగా మరో వైపు భర్త పెత్తనం అనే అంశంలో పంచాయతీ లకే పరిమితమైన భర్త పెత్తనం అనే అంశం జగిత్యాల వ్యాప్తంగా చర్చల్లోకి చేరింది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, సంబంధిత ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించాలని కల్లెడ ప్రజలు కోరుతున్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తొలగించాలని బిజెపి నేత ఎంపీ ఈటల రాజేందర్ మహా పాదయాత్ర

హైదరాబాద్, 29 అక్టోబర్ 2026, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలించాలని డిమాండ్ చేస్తూ ఈటల రాజేందర్ మహా పాదయాత్ర.

మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 27, 2026న మహా పాదయాత్ర ప్రారంభించారు. అక్టోబర్ 29 నాటికి ఈ యాత్ర కొనసాగుతు 30వ తారీకు జవహర్ నగర్ లో బహిరంగ సభతో ఈ పాదయాత్ర ముగుస్తుంది.

పాదయాత్ర ముఖ్యాంశాలు.

ప్రధాన డిమాండ్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలి.

ప్రారంభం: ఘట్‌కేసర్ మండలంలోని ఏదులాబాద్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది.

యాత్ర లక్ష్యం: డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న దుర్వాసన, వాయు కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం.

యాత్ర ప్రణాళిక: నాలుగు రోజుల పాటు సుమారు 60 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని ప్రణాళిక రూపొందించారు.

మల్కాజ్గిరి ఎంపీ బిజెపి నేత ఈటెల రాజేందర్ పాదయాత్ర ప్రారంభం దగ్గర నుండి ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఈటెల రాజేందర్ తో పాదయాత్ర చేస్తున్నారు ప్రతి ఊరిలో ఈటెల రాజేందర్ గారికి స్వాగతాలు పలుకుతూ లోకల్ లో ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తూ ఈటల రాజేందర్ తో తమ కష్టాలు పంచుకుంటున్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ని పూర్తిగా తొలగించి వ్యర్థాలను శుద్ధి చేసేదాకా తన పోరాటం ఆగదు అంటూ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఈ పాదయాత్రలో పార్టీ కార్యకర్తలు ప్రజలు ఈటల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి కూడా అభిమానులు కార్యకర్తలు ఎంపీ ఈటల రాజేందర్ సంఘీభావం తెలుపుతూ తన పాదయాత్రలో

మామేకమవుతున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తొలగించే వరకు తన పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు అనారోగ్యాల పాలు అవుతూ ప్రాణాలు

కోల్పోతున్నారనీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే ఈ పోరాటం పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు.

టోల్గేట్ వద్ద ప్రమాదం తప్పిన ప్రాణ నష్టం

హుస్నాబాద్:హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న టోల్‌గేట్ సమీపంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు గుంతలమయంగా ఉండటంతో అటుగా వెళ్తున్న స్విఫ్ట్ కారు ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలు కాగా, ప్రాణాపాయం తప్పింది. కారు తీవ్రంగా దెబ్బతింది. టోల్‌గేట్ నిర్మాణ పనులు పూర్తికాకపోవడం, రోడ్డుపై గుంతలు ఉండటం, హెచ్చరిక బోర్డులు సరిగా ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, నిర్మాణ పనుల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వరి పంటలో కత్తెర పురుగు ఉద్రుతది

హుస్నాబాద్: మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో వరి పంటను కత్తెర పురుగు ఆశించినట్లు మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజా, వ్యవసాయ విస్తరణ అధికారులు గుర్తించారు. గురువారం రైతులు స్వామి, పిట్టల బాలయ్య, కాసర్ల ఐలయ్య ల వరి పొలాలను సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. కత్తెర పురుగు రాత్రివేళల్లో వరి మొక్కల కాండాలను నేలమట్టానికి దగ్గరగా కత్తిరించి నష్టం కలిగిస్తుందని తెలిపారు. రైతులు సాయంత్రం, రాత్రి వేళల్లో పొలాలను పరిశీలించి పురుగులను ఏరివేసి నాశనం చేయాలని, పొలం గట్లపై గడ్డి, కలుపు మొక్కలను తొలగించాలని సూచించారు. పురుగు ఉధృతిని బట్టి వ్యవసాయ అధికారుల సలహా మేరకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.